BHARATH SAMACHAR DIGITAL

25, డిసెంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

వెల్దుర్తి సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా రంగి కృష్ణ



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా జలాల్పూర్ రంగి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం నాడు సాయంత్రం 6 గంటలకు వెల్దుర్తి బీఆర్ఎస్ సర్పంచులు సమావేశమై ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్ అధ్వర్యంలో జరిగింది. అధ్యక్షుడిగా జలాల్పూర్ సర్పంచ్ రంగి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా నెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి, కార్యదర్శిగా రామయ్యపల్లి సర్పంచ్ పావని ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పావని, ఎద్దులపల్లి చందన, చెట్టుపల్లి సర్పంచ్ శేఖర్, ఆరెగూడెం సర్పంచ్ చైతన్య, హనుమంత్ రెడ్డి, సోమప్ప, ఎల్కపల్లి సర్పంచ్ పావని, యశ్వంతరావుపేట సర్పంచ్ మల్లేష్, ఉప్పులింగాపూర్ సర్పంచ్ భూపాల్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, ఆరెగూడెం శేఖర్ మల్లేష్ గౌడ్ మహేందర్ రెడ్డి శంకర్ జగ్గ అశోక్ సాకారం శ్రీనివాస్ గౌడ్ కమ్మరి శ్రావణ్ పాల్గొన్నారు

© 2025 Bharath Samachar